క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

వెంకటాపురం(కె) : మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్వహణ, లైన్ల మరమ్మతుల సందర్భంగా నేడు(శనివారం) విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ సునీల్ శుక్రవారం తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. అంతరాయానికి మండల ప్రజలు సహకరించాలని కోరారు.

ఏటూరునాగారం విద్యుత్ సబ్‌స్టేషన్‌లో..

ఏటూరునాగారం : ఏటూరునాగారం విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతు పనుల కారణంగా నేడు(శనివారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ అశోక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని, వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

మొగుళ్లపల్లిలో..

మొగుళ్లపల్లి : మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాల్లో నేడు (శనివారం) సబ్ స్టేషన్‌లో సాంకేతిక మరమ్మతుల కారణంగా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏఈ ప్రమోద్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం


పనులు ప్రారంభిస్తున్న నాయకులు

వెంకటాపురం(కె) : మండలంలోని పాత్రాపురం గ్రామపంచాయతీ పరిధిలో జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సేన్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అందుకు అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

ప్రత్యేక పూజలు


పూజలు చేస్తున్న మహబూబాబాద్ సబ్‌రిజిస్ట్రార్ తస్లీమా

ములుగు రూరల్ : గిరిజనుల ఆరాధ్య దైవం బాలకుమారస్వామి అని మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని అంకన్నగూడెంలో గిరిజన సాంప్రదాయాల ప్రకారం జరుగుతున్న బాలకుమార స్వామి జాతరకు చేరుకొని ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించారు. ఆమె వెంట సర్వర్ చారిటబుల్ ట్రస్టు సభ్యులు ఉన్నారు.

అనారోగ్యంతో మహిళ ఆత్మహత్య

రేగొండ(కొత్తపల్లిగోరి) : అనారోగ్యంతో మహిళ మృతి చెందిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లిగోరి మండలంలోని వెంకటేశ్వర్లపల్లిలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి చెందిన బీస సమ్మక్క (58) గత రెండేళ్లుగా పక్షవాతంతో పడుతుంది.. ఈక్రమంలో పక్షవాతంతో తీవ్ర మనోవేదనకు గురై శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాహత్యానికి పాల్పడగా గమనించిన కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తీసుకువెళ్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు తెలిపారు. కాగా మృతురాలి భర్త సాంబయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు.

‘పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్’

పరకాల : ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంపై దృష్టి సారించకుండా కేవలం పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తోందని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విమర్శించారు. మహాశివరాత్రి సందర్భంగా పట్టణంలోని శ్రీకుంకుమేశ్వరస్వామి ఆలయంలో ఆయన సతిమణితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ నాయకులను పార్టీ మారాలని ప్రలోభాలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. అయితే ఇప్పటి వరకు పార్టీ మారిన వారితో బీఆర్ఎస్‌కు జరిగే నష్టమేమి లేదన్నారు. పార్టీ కార్యకర్తలకు ఏలాంటి సమస్య, ఆపద వచ్చినా తాను అండగా ఉంటానని స్పష్టం చేశారు. రైతులకు రైతుబంధు డబ్బులు ఖాతాల్లో జమ చేయకపోవడం చూస్తుంటే రాష్ట్రంలో కాంగ్రెస్ దుస్థితి ఏంత అధ్వానంగా ఉందో అర్థమవుతుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తుందన్నారు.


వెంకటాపురం(కె): ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు


మంగపేట: స్వామివారి కల్యాణ తంతును వీక్షిస్తున్న భక్తులు


ఏటూరునాగారం: రామన్నగూడెంలో హోమం చేస్తున్న అర్చకులు

ఘనంగా శివపార్వతుల కల్యాణం

వెంకటాపురం(కె) : మండల కేంద్రంలో కొలువుదీరిన ఉమా రామలింగేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం శివరాత్రి వేడుకలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శివరాత్రి సందర్భంగా ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో సందడిగా మారింది. మండల కేంద్రంలో నిర్వహించిన శివపార్వతుల కల్యాణాన్ని తిలకించేందుకు పలు గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. చలువ పందిల్లు, తాగునీటి సౌకర్యం కల్పించారు.

రామలింగేశ్వర స్వామి ఆలయంలో..

గోవిందరావుపేట : మండల పరిధిలోని చల్వాయి గ్రామంలోని శైవక్షేత్రం రామలింగేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు వీరమాచినేని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వేద పండితులు గోవర్ధన కిరణ్‌తో పాటు భక్తులు ఉదయం నుంచే స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు పూజలు చేశారు. కార్యక్రమంలో అంకం వినయ్ కుమార్, మూల కుమార్, వల్లభనేని శ్రీనివాస్, కృష్ణమూర్తి, రాంబాబు, పూర్ణ, గింజెపెల్లి కిషోర్, నరాల శ్రీను, బైకాని ఓదేలు, పంగ రవీందర్, కొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కన్నాయిగూడెం : మండలంలోని ఆయా శివాలయాల్లో శివ పార్వతుల కల్యాణ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బుట్టాయిగూడెం, గూర్రేవుల, తుపాకులగూడెం గ్రామాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివపార్వతుల కల్యాణాన్ని తిలకించారు. అలాగే గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించారు.

మార్మోగిన శివనామస్మరణ

మంగపేట : మండలంలోని శైవక్షేత్రాల్లో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తజన శివనామ స్మరణతో ఆలయాలు శుక్రవారం మార్మోగాయి. మండల కేంద్రంలోని ఉమాచంద్రశేఖరస్వామి, మల్లూరు శంభులింగేశ్వరస్వామి, రాజుపేట కొండలింగేశ్వరస్వామి తదితర ఆలయాల్లో శుక్రవారం తెల్లవారు జాము నుంచే అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి శివలింగాలకు అభిషేక పూజలు నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి ఉదయాన్నే భక్తులు కుటుంబ సభ్యులతో కలిసి కమలాపురం, మంగపేట, మల్లూరు, వాడగూడెం రాజుపేట తదితర గ్రామాల సమీపంలోని పవిత్ర గోదావరిలో పుణ్య స్నానాలు ఆచరించి ఆలయాలకు వెళ్లి స్వామివారిని దర్శించుకుని అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునేందుకు వందల సంఖ్యలో తరలివచ్చిన భక్తులు బారులుదీరడంతో ఆలయాలు కిటకిటలాడాయి.


ఏటూరునాగారం: శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

శోభాయమానంగా శివాలయాలు

మహాశివరాత్రి పండుగ సందర్భంగా మండలంలోని శివాలయాలు శుక్రవారం రాత్రి విద్యుత్ దీపాల కాంతులతో వందలాది మంది భక్తజన సందడితో శోభాయమానంగా దర్శనమిచ్చాయి. సాయంత్రం నుంచి రాత్రి వరకు ఆలయాలు భక్తులతో కిటకిట లాడాయి. శివరాత్రి సందర్భంగా జాగారం(ఉపవాసం) ఉన్న భక్తులు ఆలయాలకు వచ్చి ధ్వజస్తంభం వద్ద దీపాలు వెలిగించి టెంకాయలు కొట్టారు. ఆలయాల్లో శివుడిని దర్శించుకుని పూజలు చేశారు. వందలాదిగా భక్తులు ఆలయాలకు తరలి రావడంతో ఆలయ ప్రాగణాలు భక్త జన సందడి నెలకొంది.

ఏటూరునాగారం : మండల కేంద్రంలోని ఉమా రామలింగేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం శివలింగానికి ప్రత్యేక అభిషేకాలను నిర్వహించారు. రాత్రి 10.31 నిమిషాలకు శివపార్వతుల కల్యాణాన్ని అర్చకులు రాజ్‌కుమార్, సిద్ధాంతిశర్మ, ఉదయచార్యులు ఘనంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ ప్రసాద్, డైరెక్టర్లు కిరణ్, తిరుపతి, అరుణ, గ్రామస్తులు పోగుల లక్ష్మీనారాయణ, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గోదావరిలో భక్తులు పుణ్యస్నానాలను ఆచరించారు. గోదావరి ఒడ్డున ఇసుకతో శివలింగాన్ని తయారు చేసి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే రామన్నగూడెంలో గోదావరి నదికి శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను తీసుకెళ్లి అక్కడ జలాభిషేకంతో ప్రత్యేక పూజలను అర్చకులు సాయి జరిపించారు. రాజన్నగుట్ట ఆలయంలో కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మాదరి రాజు, జనార్దన్, రాంబాబు, రమేష్, రామయ్య, ఎగ్గడి కోటయ్య, దొడ్డ కృష్ణ పాల్గొన్నారు.


మంగపేట: బోరునర్సాపురంలో..


గోవిందరావుపేట: చల్వాయి రామలింగేశ్వర స్వామి ఆలయంలో..


మంగపేట: విద్యుత్ కాంతుల్లో మల్లూరు శంభులింగేశ్వరస్వామి ఆలయం


ఉమాచంద్ర శేఖరస్వామి ఆలయంలో..


తలంబ్రాలు తీసుకువస్తున్న దంపతులు


రామప్పలో..

జీరో విద్యుత్‌తో ఆనందం


జీరో విద్యుత్ బిల్లు అందజేస్తున్న నాయకులు

గోవిందరావుపేట : జీరో విద్యుత్ బిల్లుతో ప్రజల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుకు, పీసీసీ మాజీ కార్యదర్శి పైడాకుల కృష్ణమూర్తి అన్నారు. మండల కేంద్రంలోని చల్వాయిలో శుక్రవారం ప్రజా పాలనలో భాగంగా గృహ జ్యోతి పథకం ద్వారా మహిళలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ...గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ ఇవ్వడం జరుగుతుందన్నారు. నిజమైన ప్రజా పాలన కాంగ్రెస్ పార్టీదే అని సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.కార్యక్రమంలో ఎంపీటీసీ గుండెబోయిన నాగలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గనపాక సుధాకర్, మాజీ సర్పంచ్ మేకల సుదర్శన్, దేవరపల్లి మల్లారెడ్డి, నరాల సమ్మిరెడ్డి, కందాల వెంకన్న, కాసర్ల రాంబాబు, జక్కి వికాస్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతు

కాళేశ్వరం : మహదేవపూర్ మండలం కాళేశ్వరం –మద్దులపల్లి మార్గమధ్య గల నల్లవాగు వంతెన శిథిలావస్థకు చేరి, రోడ్డు ధ్వంసమైందని ‘శిథిలావస్థలో నల్లవాగు వంతెన’అనే శీర్షికన బుధవారం ప్రచురితమైన కథనానికి ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించారు. శుక్రవారం వంతెనపై గుంతలను పూడ్చి, బీటీ రోడ్డు వేశారు. దీంతో మద్దులపల్లి, పలుగుల, కుంట్లం గ్రామస్తులు సాక్షికి కృతజ్ఞతలు తెలిపారు.

విరాళం అందజేత

మహాముత్తారం : మండలంలోని బోర్లగూడెం గ్రామంలోని సీతారామ ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి శుక్రవారం పెగడపల్లి గ్రామానికి చెందిన జాటోత్ పూల్‌సింగ్‌నాయక్ రూ.2వేలు ఆలయ కమిటీ చైర్మన్ ఒల్లాల రమేష్‌కు అందజేశారు.

ఉన్నతస్థాయిలో స్థిరపడాలి

దామెర : విద్యార్థులు చదువులో రాణించి ఉన్నతస్థాయిలో స్థిరపడాలని డిస్నీల్యాండ్ టెక్నో పాఠశాల ముఖ్య సలహాదారులు మల్లయ్య, సదయ్య, లక్ష్మీ నివాసం సూచించారు. మండలంలోని ఒగ్లాపూర్ డిస్నీల్యాండ్ టెక్నో పాఠశాలలో శుక్రవారం స్వయం పాలన దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ శోభారాణి, డైరెక్టర్లు రాకేషభాను, దినేష్‌చందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదల అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం


విజేతలకు బహుమతి ఇస్తున్న మంత్రి సీతక్క

● రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

ఏటూరునాగారం : కాంగ్రెస్ పాలనలో పేదల అభివృద్ధే లక్ష్యమని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నియోజకవర్గానికి 3,500ల ఇళ్లు వస్తున్నాయని, అర్హులైన వారికి ఇవ్వడం జరుగుతుందన్నారు.

ఆలయంలో పూజలు

మండల కేంద్రంలోని శివాలయంలో మంత్రి సీతక్క ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఉదయచార్యులు, రాజ్‌కుమార్ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. నూతనంగా ఎన్నికైన ఆలయ చైర్మన్ ప్రసాద్, డైరెక్టర్లను సన్మానించారు. అనంతరం మల్లికార్జున స్వామి ఆలయంలో సీతక్క పూజలు నిర్వహించారు.


శివాలయంలో పూజలు చేస్తున్న మంత్రి సీతక్క

గెలుపోటములు సహజం

క్రీడల్లో గెలుపోటములు సహజమని మంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్‌లో జరిగిన మూడు జిల్లాల వాలీబాల్ ముగింపు కార్యక్రమానికి హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..ఏటూరునాగారం క్రీడా మైదానం మిని స్టేడియం గురించి క్రీడాకారులు చెప్పారని, అభివృద్ధికి నిధులు ఇస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, ఇర్సవడ్ల వెంకన్న, గుడ్ల దేవేందర్, చిటమట రఘు, వావిలాల ఎల్లయ్య, ఆయూబ్, ఖలీల్, మడుగూరి ప్రసాద్, గౌస్, లాలయ్య, కిషోర్, కర్ల అరుణ, రాధిక, తదితరులు పాల్గొన్నారు.

రేపు ఉచిత కంటి వైద్యశిబిరం

భూపాలపల్లి రూరల్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో రేపు (ఆదివారం) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ అవకాశాన్ని రిటైర్డ్ ఉద్యోగులతో పాటు ప్రస్తుత ఉద్యోగులు, ఆరోగ్య శ్రీ కార్డుదారులు వినియోగించుకోవాలని ఆసంఘం జిల్లా అధ్యక్షుడు రామచంద్రమూర్తి, ప్రధాన కార్యదర్శి పగడాల ఐలయ్య శుక్రవారం ప్రకటనలో తెలిపారు.

ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి


సన్మానిస్తున్న సంఘం బాధ్యులు

ఏటూరునాగారం : శివాలయం అభివృద్ధికి ఎన్నికైన చైర్మన్, డైరెక్టర్లు కృషి చేయాలని ఆర్యవైశ్య ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మడుగూరి నాగేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శివాలయం ఆవరణలో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమారామలింగేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ మడుగూరి ప్రసాద్, కమిటీ డైరెక్టర్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నూన ప్రభాకర్, బచ్చు సతీష్, సత్యనారాయణ, బొలసాని గౌరి శంకర్, గుంత రమేష్, గంజి రమేష్, సాంబశివరావు, సిరిపురం చందు, మడుగూరి శ్రీనివాస్, డైరెక్టర్లు గారె పోశాలు, ఇర్సవడ్ల కిరణ్, వల్స తిరుపతి, రామ్‌లాల్, కట్కూరి రాధిక, కర్ల అరుణతో పాటు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి


ములుగు రూరల్: సన్మానం చేస్తున్న అన్వేష్


వెంకటాపురం(కె): ర్యాలీగా వస్తున్న మహిళలు


కన్నాయిగూడెం: మహిళా ఉపాధ్యాయిలను సన్మానిస్తున్న నాయకులు

వెంకటాపురం(కె) : మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని కాఫెడ్ స్వచ్చంద సేవా సంస్థ డైరెక్టర్ లూర్థు రాజు తెలిపారు. శుక్రవారం సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వేపచెట్టు సెంటర్ నుంచి ర్యాలీ తీశారు. అనంతరం కాఫెడ్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆవరణలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఆత్మస్థైర్యంతో అనుకున్నది సాధించాలని తెలిపారు. ఎంపీటీసీ కొండపర్తి సీతాదేవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిడెం సాంబశివరావు, కాల్వ సుందర్ రావ్, సిబ్బంది హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ములుగు రూరల్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని దేవానగర్ గ్రామంలో ఉపాధి కూలీలకు ఆదర్శ యూత్ అధ్యక్షుడు అన్వేష్ ఆధ్వర్యంలో కూలీలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు. కార్యకరమంలో ఉపాధి హామీ సిబ్బంది అశోక్, సుమన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

కన్నాయిగూడెం : అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా మండలంలోని గూర్రేవుల పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న మహిళా ఉపాధ్యాయులను జిల్లా పీఆర్టీయూ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొయ్యడ సురేందర్ మాట్లాడారు. మహిళలను సమాజంలో ప్రతీ ఒక్కరు గౌరవించాలని తెలిపారు. పాఠశాల్లో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులు స్వరూప, స్వాతి, పద్మావతిని శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రౌతు రాజ్‌కుమార్, భిక్షపతి, రవి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

వలస కూలీల వివరాలు ఇవ్వాలి

వెంకటాపురం(కె) : మండలంలోని మిర్చి తోటలు ఏరేందుకు వచ్చే ఛత్తీస్‌గఢ్ వలస కూలీల వివరాలను రైతులు తప్పనిసరిగా పోలీసులకు అందించాలని వెంకటాపురం ఎస్సై అశోక్ సూచించారు. శుక్రవారం మండలపరిధిలోని గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఉన్న వలస కూలీల వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుంచి వచ్చిన కూలీల ఆధార్ కార్డులను పరిశీలించి వారి వివరాలను సేకరించారు. వలస కూలీల ముసుగులో నిషేధిత మావోయిస్టు పార్టీకి సంబంధించిన వ్యక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. వలస కూలీలలో అనుమానిత వ్యక్తులు వచ్చినట్లు తెలిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. బాల కార్మికులను మిర్చి తోటల్లో పనులకు పెట్టుకోకూడదని, అలాంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.


కూలీల వివరాలు తెలుసుకుంటున్న ఎస్సై అశోక్

బలరాంనాయక్ ఎంపికపై హర్షం

మంగపేట : లోక్‌సభ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్‌ను పార్టీ అధిష్టానం ప్రకటించడం పట్ల కాంగ్రెస్ పార్టీ మండల శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆపార్టీ మండల అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య, జిల్లా నాయకులు వల్లెపెల్లి శివప్రసాద్ మాట్లాడుతూ గతంలో మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ నుంచి కేంద్ర మంత్రిగా పనిచేసి ఏజెన్సీ అభివృద్ధికి కృషి చేశారన్నారు. మారుమూల ఏటూరునాగారం ఏజెన్సీ అభివృద్ధి ఆయన హయాంలోనే జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎంపీగా పోటీచేసేందుకు మళ్లీ అవకాశం కల్పించడం శుభపరిణామం అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో గ్రామీణ పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క నాయకత్వంలో అధిష్టానం ఆదేశాలతో సమన్వయంతో పనిచేసి ఎంపీగా బలరాం నాయక్‌ను అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కారుపోతుల నర్సయ్యగౌడ్, శ్రావణ్‌కుమార్, పెద్ది నర్సింహారావు, భగవాన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

మహిళా కానిస్టేబుళ్లకు సన్మానం



టేకుమట్ల : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుళ్లుగా విధులు నిర్వర్తిస్తున్న రంజిత, స్రవంతి, దీప్తి, దివ్యను శుక్రవారం మహిళా దినోత్సవ సందర్భంగా ఎస్సై గట్ల సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సైలు అమరేందర్‌రెడ్డి, ఇంతియాజుద్దిన్, హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుల్ మధుకర్ ఉన్నారు.